ANDHRA BHOOMI
SECUNDERABAD, ANDHRA PRADESH
Grams: "BHOOMI"
Phone: Editorial—72127
Office—Three Lines—72126
Regd. H. 309
ఉదయం *
Largest Circulated Telugu Daily Published From The Capital

అంధ్రభూమి ప్రకటనల రేట్లు
1971 ఏప్రిల్ 1 నుంచి
బ్యాజువల్ 249 సెం.మీ. వరకు సెం.మీ. రు 4-00
కంటాక్టు 250 సెం.మీ 12 నెలలకు 3-00
కంపెనీ, బిండరు కోర్టునోటీసులు " 5-00
కంపెనీ అధ్యక్షోపన్యాసాలు సెం.మీ. " రు. 4-00
ప్యానల్స్: బ్యాజువల్ రు 80/-
కంటాక్టు 120 ప్యానల్స్ - 12 నెలలు రు 25/-
(సర్చార్జి 10% అదనం)
వివరాలకు:- మేనేజర్ బిజినెస్ మేనేజర్
"ఆంధ్రభూమి" సికింద్రాబాద్.(ఆం.ప్ర

ఆంధ్రభూమి

ఎడిటర్: గోరాశాస్త్రి

112694

వాష్ అండ్ వేర్, ప్రింటెడ్
నైలాన్, జార్జెట్
చీరెలు
వస్త్రాలలో ధరించుటకు అనువైన అతి ఆకర్షణీయ
ప్రింటెడ్ నమూనాలు
తేజూ మల్స్
ఎక్స్‌క్లూసివ్ ఎంపోరియం
ఎమ్ జి రోడ్ సికింద్రాబాద్

సంపుటి : 12 సంచిక 279 * సికిందరాబాద్ 13—7—1972 గురువారం * 6 పేజీలు : 16 పైసలు
(Inclusive of Excise Duty)

ఉపఖండంలో సుస్థిర శాంతికి హామీ లభిస్తేనే యుద్ధఖైదీల విడుదల

ప్రధాని స్పష్టీకరణ: సిమ్లా చర్చలు 'శుభారంభమైనా' అపరిష్కృత సమస్యలు ఇంకా ఉన్నాయని వివరణ

న్యూఢిల్లీ జూలై 12 (పి టి ఐ యు ఎన్ ఐ)

భారత పాకిస్తాన్‌ల మధ్య సహకారానికి సంబంధించి సిమ్లా శిఖరాగ్ర సభ "శుభారంభ"మనీ అయితే "ఉపఖండంలో సుస్థిర శాంతికి హామీ లభించే వరకూ యుద్ధఖైదీల విడుదల ప్రసక్తి లేదనీ ప్రధాని ఇందిరాగాంధీ స్పష్టం చేసారు

కాశ్మీర్‌లోని సరిహద్దుతోసహా ఉభయ దేశాలమధ్య సరిహద్దులపరిష్కారంపై సర్వ శాంతిసాధన ఆధారపడి ఉన్నదనీ నేడు ఇక్కడి పత్రికా విలేకరులగోష్ఠిలో మాట్లాడుతూ అమె చెప్పారు

సేనల ఉపసంహరణవంటి విషయాలపై ఇంకా అంగీకారం కుదరవలసి ఉన్నది సమస్యల పరిష్కారానికి ముఖాముఖీ చర్చలు జరుపుకోవాలని ఉభయదేశాలూ అంగీకరించాయి ముందు సుస్థిరశాంతి అవసరం ఆయుధాలపై పరిమితి విధింపు వంటి ఇతర సమస్యల పరిష్కారానికి తదుపరి చర్చలు గికోనడంపై ఆ సుస్థిరశాంతి సాధన అనేది ఆధారపడి ఉన్నదని అమె వివరించారు

బంగ్లాదేశ్ విమోచనపోరాటం భారతనే సలసమష్టి సాయుధశక్తులకి పాకిస్తాన్ సైనికులొంగిపోయారుకాబటి బంగ్లాదేశ్‌కూడా చర్చలలో పాలొని అంగీకారానికి వచ్చే వరకు ఆ యుద్ధ ఖైదీలవిడుదల సమస్య పరిష్కారంకాదని అమె స్పష్టంచేసారు

కాశ్మీర్‌లోని యుద్ధవిరమణ రేఖనే అంతర్జాతీయ సరిహద్దుగా గుర్తించాలని సిమ్లా చర్చలలో ఎదుకు పట్టుపట్టలేదని ప్రశ్న అమె సమాధానమివ్వనిరాకరించారు అలాతే "ఈ విషయంలో మన వైఖరి ఏమిటో మీకు తెలుసు" అని వెంటనే అమె చెప్పారు

బాంగ్లాదేశంలో కాశ్మీర్ అంతర్భాగమైనప్పుడు, మళ్లీ కాశ్మీర్ సమస్యపై "తుది పరిష్కారానికి" చర్చలు జరపాలని సిమా ఒప్పందంలో ఎందుకు పేర్కొన్నారని సిమా ఒక విలేకరి ప్రశ్నించారు

"అది సమాధానం కుదరవలసిన ప్రశ్న అనేది సత్యం.దానికి సరిహద్దుకు సంబంధం ఉన్నది దానిపై ఇంతవరకు తుది పరిష్కారం కుదరలేదు" అని అమె సమాధానమిచ్చారు

కాశ్మీర్ సమస్యను మళ్లీ సమితిలో కనక ప్రస్తావిస్తే ఏమి లేసారని ప్రశ్నించగా, అది ఊహాజనితమైనదని ప్రధాని అన్నారు సమితి పర్యవసానంలో ఆ సమస్య ఉంటేటు మారడానికి పాకిస్తాన్ యత్నిస్తే అది సిమా ఒప్పంద ఆశయానికి అనుగుణమైనది మాత్రం కాదని అమె అన్నారు

కాశ్మీర్ సమస్య విషయంలో కానీ

(మిగతా 2వ పేజీలో)

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్కులో సఫారీ పార్కుకు కేంద్రమంత్రి డాక్టర్ సరోజిని మహిషి నిన్న శంకుస్థాపన చేసిన దృశ్యం. అటవీశాఖ ప్రధానాధికారి శ్రీ పి ఎస్ రావు పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ. అటవీశాఖమంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు డాక్టర్ మహిషి ముఖ్యమంత్రి పి వి నరసింహారావు మంత్రి డాక్టర్ దేవానందరావు చిత్రంలో ఉన్నారు

సిగరెట్ ప్యాకెట్లపై పొగ త్రాగడంవల్ల దుష్ఫలితాల హెచ్చరిక

కేంద్రానికి సూచిస్తామని విధానసభలో మంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 12

పొగ త్రాగడంవల్ల సంభవించే దుష్ఫలితాలను గురించిన హెచ్చరికల లేఖిత సిగరెట్ ప్యాకెట్లపై అంటి దవలసిందిగా తయారీదారులను ఆదేశించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి సూచిస్తుందని ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం అలీ అన్సారీ నేడు విధాన సభలో తెలియజేసారు

"పొగ త్రాగడంవల్ల క్యాన్సర్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు సంభవిస్తాయి" అనే హెచ్చరిక గల లేఖిత్రను సిగరెట్ ప్యాకెట్‌లపై అంటించాలని అంతకు ముందు మిత్రవాద కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పంచా నిత్యానారాయణ సూచించారు

పొగ త్రాగడానికి వ్యతిరేకంగా ఉద్యమం సాగించాలని ప్రభుత్వం నిర్ణయించలేదని ఆరోగ్య మంత్రి శ్రీ అన్సారీ

మిగతా 4వ పేజీలో

25న కాంగ్రెస్, కమ్యూనిస్టుపార్టీల సమష్టి ఊరేగింపు

హైదరాబాద్ జూలై 12 (ఎ ఎన్ ఎస్)

భూసమతా పరిషత్ తగ్గింపు ఆందోళనకి అనుకూలంగా కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టుపార్టీలు ఈ నెల 25వ తేదీన సమష్టిగా ఊరేగింపు జరుపుతారు

సి పి ఐ రాష్ట్ర మండలి కార్యదర్శి శ్రీ టి నరసింహారావు ఈ విషయం తెలియజేసారు

కాంగ్రెస్ వాదులతో కలిసి ఊరేగింపు జరపనున్న ప్రస్తావిత 22 న కమ్యూనిస్టు పార్టీ జరుపదలచుకున్న ఊరేగింపును రద్దు చేసినట్లు అయిన ప్రకటించారు

సైగల భాష

న్యూఢిల్లీ జూలై 12 (యు ఎన్ ఐ)

చేతులు పరస్పరం మాట్లాడుకుంటాయా అయితే ఏ భాషలో మాట్లాడుతాయి?

సోవియట్ రష్యాలోని ఖిలిస్తాన్‌కు చెందిన కీటక శాస్త్రజ్ఞుడు పి జరికోవ్స్కీ ఈ ప్రశ్నకి సమాధానమిచ్చారు చేతులు సైగలతో మాట్లాడుకుంటాయని ఆయన చెప్పారు

శరీరం ఉపయోగించి సైగలద్వారా అవి మాట్లాడుకుంటాయి ఈ ఉపయోగం మూడు రకాలుగా ఉంటుందనీ ఆయన చెప్పారు

పరిశ్రమలకారిగా త్రైపాక్షిక కమిటీలు: ప్రభుత్వ నిర్ణయం

విధానసభలో కార్మికమంత్రి టి.అంజయ్య ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ జూలై 12 (పి టి ఐ)

పెద్ద, పలవదార పరిశ్రమలు, ఇంజనీరింగ్ మొదలైనవి పరిశ్రమలకై త్రైపాక్షిక పారిశ్రామిక సంబంధాల కమిటీలను రాష్ట్రంలో ఏర్పరచడానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించినది

నేడు విధానసభలో కార్మిక ఉపాధి కల్పనశాఖల బడ్జెట్ పద్దులను ప్రతిపాదిస్తూ మంత్రి టి అంజయ్య ఈ సమాచారాన్ని తెలిపారు ఈ పరిశ్రమలలో ఉత్పన్నమయే వివాదాలను స్వచ్ఛందంగా పరిష్కరించుకొనడానికి వీలుగా పరిశ్రమల యాజమాన్యానికి, కార్మికులకు తోడ్పడే విధంగా ప్రభుత్వం ఈ కమిటీలను వీలయినంత త్వరగా ఏర్పాటుచేయ దలుచుకున్నదని ఆయన అన్నారు

కార్మిక సంక్షేమ కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయడానికి తోడ్పడే విధంగా చట్టబద్ధమైన కార్మిక సంక్షేమ సలహా బోర్డును రాష్ట్రస్థాయిలో ఏర్పరుచున్నారని దానిలో యజమానులు కార్మికుల సమూహ ప్రతినిధులు ఉంటారని వలసిన పరిశ్రమ వలసిన తాలు వంటి పేజీ ఎదారం ఇండస్ట్రీ, అటవీ ఉత్పత్తులు కలవ మొదలగు పరిశ్రమలకై కనీస వేతనాలను నిర్ణయించడానికి కనీస వేతననిర్ణాయక సమూహాలను ఏర్పాటుచేసే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదనీ, వేతన పరిశ్రమకు కనీసవేతనాలను నిర్ణయించారని చట్టాలను వ్యవస్థాయం ప్రతి పరిశ్రమలకి కనీసవేతనాలను నిర్ణయించే పని జరుగుతున్నదని కార్మికమంత్రి తెలిపారు

కార్మికులకు బడ్జెట్ పద్దులపై చర్చను ప్రారంభించుతూ కమ్యూనిస్టు గ్రూపునాయకుడు వి త్రిష్ణ వేతనాలు పెరుగుతున్నదనిపాదనలను పరిపుష్టం చేయడానికి ప్రభుత్వం కేంద్ర కార్మిక సంఘాలతో సంప్రదించాలని కోరారు

ప్రభుత్వం నేతలు సిఫారసులను

(మిగతా 4వ పేజీలో)

ఆంధ్రాబ్యాంక్ ఆఫీసర్ వేతనాల హెచ్చింపు

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 12

ఆంధ్రాబ్యాంక్ ఆఫీసర్ సంఘానికి మేనేజ్‌మెంట్‌కు మధ్య కుదిరిన ఒక ఒప్పందం ప్రకారం 600మంది ఆఫీసర్లకు ఒక్కొక్కరికి నూరు రూపాయలనుండి 260 రూపాయలవరకు జీతాలు పెరుగుతాయి.

కోస్తా ప్రాంతం దక్షిణాన గ్రానైట్ పరిశ్రమ నిర్మాణం

పార్లమెంటుసభ్యుల సలహాకమిటీ సమావేశంలో రక్షణ ఉత్పత్తిశాఖ మంత్రి ప్రకటన

విశాఖపట్నం జూలై 12 (యు ఎన్ ఐ)

వాంతియ జిల్లాలో రక్షణకై కోస్తావెంట గ్రానైట్ పరిశ్రమగాను 100 టన్నుల గ్రానైట్టును 100 టన్నుల గ్రానైట్టుమ, రక్షణకోసం మన దేశంలో తయారుచేస్తారని రక్షణ ఉత్పత్తిశాఖమంత్రి వి సి శుక్లా నేడు ఇక్కడ తెలిపారు

రక్షణమంత్రిత్వశాఖపార్లమెంటుసభ్యుల సలహాకమిటి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ శుక్లా కోస్తా జిల్లాల రక్షణ పరిస్థితి పరిశీలించడం జరుగుతుందని తెలిపారు

కాకినాడ, విశాఖపట్నం, నెల్లూరు, ఒంగోలు, మచిలీపట్నం, నరసాపురం,

పంచాంగం

గురువారం—జూలై 13

శ్రీ నిజ్ఞ ఆంధ్రభూమి పరీధావినామ సంవత్సర ఆషాఢ శుక్ల తదియ రాత్రి గం 8-51 నిం వరకు తదుపరి చవితి ఆశ్లేష పగ్రహ్న గం 1-16 నిం కు తత్పూర్వ మఘ వర్జ్యం రాత్రి గం. 2-06 నిం కు ముగిసి గం. 3-48 నిం కు.

దినమంతయు సర్వసాధారణముగా శుభము.

ఉదయము వియోగములకు ఉద్యోగ ప్రయత్నములకు, స్త్రీకు లేవనకు కీడారంగ సంబంధ విషయములకు, గృహనిర్మాణ యత్నము మార్పులకు, వ్యాపార సంబంధ విషయములకు శుభము.

ఆంధ్రభూమి

గురువారం, 13 జూలై 1972

ముస్లిం వ్యక్తిపర శాసనాల సంస్కరణ

దేశంలోని ప్రజలందరికి ఒకే సివిల్ కోడ్‌ను వర్తింపజేయడమన్నది చాలా క్లిష్టమైన అంశమని ప్రధాని శ్రీమతి గాంధీగారు బుధవారంనాడు పత్రికావిలేకరుల గోష్ఠిలో ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

ఇటువంటి సివిల్‌కోడ్‌ను ఎవరు వ్యతిరేకిస్తారో అమె పేర్కొనలేదుకాని మైనారిటీ వర్గాలవారు ఈ విషయంలో ఒక నిర్ణయానికిరావాలని అన్నారు. మైనారిటీ వర్గాలలో ఈ అంశంపై నానా అభిప్రాయాలు ఉన్నాయని, వారిలోనే యువతరంవారు మనకంటె అభ్యుదయవాద దృక్పథం కలిగిఉన్నారనికూడా ప్రధాని అన్నారు.

మైనారిటీవర్గాలు అని ప్రధాని బహువచనం ఉపయోగించినప్పటికి ఉమ్మడి సివిల్‌కోడ్‌ను తీవ్రంగా ప్రతిఘటించే మైనారిటీ వర్గం ముస్లిములదని అమెకు తెలియకపోదు. అయితే ఆ మైనారిటీ వర్గాన్ని అలా పేర్కొనకపోవడమన్నది ఒక సంప్రదాయంగా ఏర్పడినది. దీనికి చారిత్రక కారణాలు ఉండవచ్చు కాని సమస్యను చర్చకు తీసుకున్నప్పుడు వ్యతిరేకిస్తున్నవర్గాలేవో అనుకూలంగా ఉన్న వర్గాలేవో పేర్కొనకుండా ఎలా కుదురుతుంది. అలా పేర్కొనడమే అభివృద్ధి నిరోధక లక్షణమని అతివాదవర్గాలవారు కువిమర్శలుకూడా చేస్తుంటారు. ఆ విమర్శలకు జంకవలసిన పనిలేదు.

ఈ అంశంపై బహుశా ఒక నిర్దిష్టమైన అభిప్రాయాన్ని వ్యక్తపరచిన తొలి రాష్ట్రప్రభుత్వం మహారాష్ట్రప్రభుత్వం ముస్లిములలో బహుభార్యాత్వాన్ని నిషేధించే శాసనాన్ని తీసుకురావాలని. ఆ ప్రభుత్వం కేంద్రాన్ని గట్టిగా కోరినది ఇందుకు సంబంధించిన శాసనాన్ని ఏకక్క రాష్ట్రప్రభుత్వమో ఆమోదించి అమలుపరచిన దానికన్న కేంద్రశాసనం ఉన్నట్టయితే దేశవ్యాప్తంగా దానిని అమలుజరపడం సులభసాధ్యమై, శాసనోల్లంఘనకు అవకాశం లేకుండా పోతుందని అభిప్రాయపడినది

బహుశా మహారాష్ట్ర శాసనసభలో చర్చకువచ్చిన ఈ అంశాన్నిగురించే పత్రికాగోష్ఠిలో ప్రధానిని విలేకరులు ప్రశ్నించడం దానిని అమె చమత్కారంగా దాటవేయడం జరిగినది సివిల్‌కోడ్ అంటే ఏమిటోకాదు అని కారనత్వం, వివాహం. విడాకులు ఇత్యాది వ్యక్తిపరమైన వ్యవహారాలకు సంబంధించిన శాసనాల సముదాయం

మనరాజ్యాంగం కులమత ప్రాంత విచక్షణలేకుండా దేశపౌరులందరికి సమానహక్కులను ప్రసాదించినది అయితే మైనారిటీలకు కొన్ని రక్షణలు కల్పించినది. వారిమనుగడకే ముప్పు వాటిలే పరిస్థితిరాకుండా కాపాడటానికి ఉద్దేశించినవి. అంతేకాని వీటిని సాధనంగా తీసుకుని మెజారిటి పౌరులకు లేని హక్కులను సంపాదించుకోడానికికాదు. కాని ఆచరణలో అదే జరుగుతున్నది. విద్యాసంస్థల విషయంలోకాని, మతసంస్థల విషయంలోకాని, ప్రస్తుత చర్చనీయాంశమైన వ్యక్తిపర శాసనాల విషయంలోకాని మెజారిటివర్గంవారు రెండవశ్రేణి పౌరులుగా దిగజారిపోయే శోచనీయ స్థితి ఏర్పడనది కొన్నిసమస్యలు రాజకీయ వివరణామాలకుకూడా దారితీస్తున్నవి

ముస్లిముల వ్యక్తిపర శాసనాలకు సంబంధించినంతవరకు వాటిని ఆధునిక యుగానికి సరిపడేవిధంగా సంస్కరించవలసిన అవసరం ఎంతైనాఉన్నది. ముఖ్యంగా బహుభార్యాత్వాన్ని, పురుషుడు ఏకపక్షంగా భార్యకు విడాకులిచ్చే పద్ధతిని అంత మొందించవలసిన అవసరం ఉన్నది

ఈ సంస్కరణలు తీసుకురావాలని వారే కోరుకోవాలని ఇతరమతాలవారు వాటిగురించి మాట్లాడరాదనడంలో అర్థంలేదు ప్రపంచంలో ఏమూల ఎవరిపై అత్యాచారాలు జరుగుతున్నా విమర్శించే అధికారం ప్రపంచ ప్రజలందరికి ఉన్నదనుకునే ఈ ఆధునిక యుగంలో పొగగునే దుర్భరస్థితిలో ఉన్న మహిళల గురించి సంఘ సంస్కరణాభిలాషులవైనా మాట్లాడకుండా ఎలా ఉండగలరు?

ఈ వాంఛ వారిలోనుండే ప్రకటితం అయితే మంచిదే, కాని ఇప్పటి వ్యవస్థలో అటువంటి అవకాశం తక్కువ. ప్రధాని పేర్కొన్నట్టు యువతరం వారు చర్చలు. గోష్ఠులద్వారా ఇటువంటి కోర్కెలను ప్రకటిస్తున్నారు. కాని పెద్దలు, అందులోను కాంగ్రెస్ కమ్యూనిస్టు వంటి అభ్యుదయ పార్టీలలో సభ్యులుగా ఉన్నవారు సైతం వ్యక్తిపర శాసనాల దగ్గరకు వచ్చేసరికి మధ్యయుగపు మన సత్వాన్నే ప్రదర్శిస్తున్నారు. సంపూర్ణంగా ముస్లిం రాజ్యాలైన ఇరాక్, ఇరాన్ టునీషియాలలో అవలు జరిగిన సంస్థలనైనా అంగీకరించే స్థితిలో లేరు, ఏ మహిళలకైతే విముక్తి కల్పించడానికి ఈ సంస్కరణలు ఉద్దేశించ బడినవో వారే వీటిని వ్యతిరేకిస్తున్నారు. అయితే ఇందులో ఆశ్చర్య పడవలసిన దేమీలేదు ఏ సంస్కరణకైనా దాని విలువ తెలిసే వరకు ప్రతిఘటన తప్పదు.

కాని ప్రభుత్వం బాధ్యత ఏమిటి? వారిలో మార్పురాని అని వదిలేయడం సబబుకాదు. ఈ విషయంలో ఆ వర్గంవారి అభిప్రాయాలను మార్చడానికి, వారి నాయకులను ముఖ్యంగా వారిలో అభ్యుదయ కాముకులైన వారిని ఒకచోట చేర్చి ప్రసంగించడం అవసరం. ఈ విషయంలో మహారాష్ట్ర ప్రభుత్వం చేసిన తొలిప్రస్తావన సాగబోయే చర్చకు ప్రాతిపదిక అయితే బాగామంచిది.



నిన్నటి నుండి ప్రారంభించిన ఫ్లడ్ లైట్ల సౌకర్యంతో రాత్రిళ్లు కాంతివంతంగా కనిపిస్తున్న చార్మినార్ దృశ్యం

ఉద్యోగావకాశాల పరిశీలనకై జిల్లా స్థాయి కమిటీలు

(ఆంధ్రభూమి వార్తావిధి)

హైదరాబాద్ జూలై 12

ఉద్యోగావకాశాల పరిశీలనకై ఆయా జిల్లాలనందలి కార్మికులతో జిల్లా స్థాయి కమిటీలను త్వరలో ఏర్పాటు చేస్తానని కార్మిక మంత్రి శ్రీ టి అంజయ్య నేడు రాష్ట్ర విధానసభలో చెప్పారు.

కార్మికశాఖ పద్దులపై చర్చకు సమాధానమిస్తూ శ్రీ టి అంజయ్య యీవివరాలు చెప్పారు. ఆయా జిల్లాలలోని కార్మికుల సమస్యలను ముదిసరుకుల సరఫరా కొరత వల్ల పరిశ్రమలు ఎదుర్కొనే ఇబ్బందులను యీకమిటీలు పరిశీలిస్తాయని ఆయన చెప్పారు

మంత్రి సమాధానం తరువాత కార్మికశాఖ పద్దులను సభ ఆమోదించినది

నిబంధనల న్యాయమైన కోర్కెలను గుర్తించబడుతుందా, పరిశ్రమలన్నీ మూసివేస్తామని పారిశ్రామిక వేత్తలు బెదిరిస్తే అటువంటి పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలదని శ్రీ అంజయ్య హెచ్చరించారు పారిశ్రామికవేత్తల బెదిరింపులకు ప్రభుత్వము ఇక ఏమాత్రం లొంగబోదని ఆయన అన్నారు

కార్మిక సంక్షేమ కార్యక్రమాలపై కక్ష పూరిత ధోరణి పారిశ్రామికవేత్తలలో పెరుగుతున్నదని ప్రభుత్వం యీ ప్రకటనను సమర్థించదని ఆయన అన్నారు

పరిశ్రమలలో 80 శాతం దాకా స్థానికులనే నియమించే విషయంపై పారిశ్రామిక వేత్తలతో ఒప్పందం చర్చలు జరిపామని ఆయన చెప్పారు ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిల్‌ద్వారానే అభ్యర్థులను నియమించాలని ప్రభుత్వం పట్టువిడిచి పరిశ్రమలు మూసివేస్తామని కొందరు బెదిరిస్తున్నారని అటువంటి పరిశ్రమలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోగలదని శ్రీ అంజయ్య హెచ్చరించారు

మూలవేతన పెంపుకు ఎ శ్రీరాములు ఈ అంశం అందరికి వర్తిస్తే తాము హర్షిస్తామని అన్నారు

ఆంధ్రప్రాంతంలో పనిచేసే తెలంగాణ ఉద్యోగులకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరించవలసే విషయం ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి అన్నారు

త్వరలో వేళ్ళకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ప్రాంతీయ పక్షపాతమిస్తూ ఉద్యోగాలను నిశ్చర వర్గీకరణ ఈ బదిలీ సౌకర్యాన్ని అనే ఉంచడానికి కూడా చర్యలు తీసుకోవడం అత్యంతరం లేదని అన్నారు

ఆంధ్ర ప్రాంతానికి బదిలీకై 338 మంది ఎస్.జి.టి.ల దరఖాస్తులు

23 మందిని పంపివేసినట్టు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి వార్తావిధి)

హైదరాబాద్ జూలై 12

ఆంధ్ర ప్రాంతంలోని ప్రభుత్వ కార్యాలయాలకు బదిలీకై 338 మంది ఎస్.జి.టి.ల దరఖాస్తులు వెల్లువలా వారిలో 23 మందిని బదిలీ చేయడం జరిగినది

మిగతా దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి

ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు నేడు పదానసభ ప్రశ్నల సమయంలో పై సమాధానాన్ని తెలిపారు ఈ దరఖాస్తుదారులు ఈ సంవత్సరం జనవరిలో జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వు నిబంధనల కింద బదిలీకి అర్హులు

ఆంధ్ర ఉద్యోగులకు ప్రభుత్వం అన్యాయం చేస్తున్నదని ప్రతిపక్షాల చేసిన విమర్శను ముఖ్యమంత్రి ప్రస్తావిస్తూ ఉద్యోగులు స్వేచ్ఛగా కోరినందువలనే ఈ బదిలీ ఏర్పాట్లను చేసినట్లు తెలిపారు ఈ ఏర్పాటును తప్పుగా అపగాహన చేసుకొనినవారు లేదా ఆంధ్ర ప్రజలకు అన్యాయం లేని పక్షంలో ప్రభుత్వం వెంటనే రద్దు చేయగలదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు

మూలవేతన పెంపుకు ఎ శ్రీరాములు ఈ అంశం అందరికి వర్తిస్తే తాము హర్షిస్తామని అన్నారు

ఆంధ్ర ప్రాంతంలో పనిచేసే తెలంగాణ ఉద్యోగులకు కూడా ఈ సౌకర్యాన్ని విస్తరించవలసే విషయం ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి అన్నారు

త్వరలో వేళ్ళకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ప్రాంతీయ పక్షపాతమిస్తూ ఉద్యోగాలను నిశ్చర వర్గీకరణ ఈ బదిలీ సౌకర్యాన్ని అనే ఉంచడానికి కూడా చర్యలు తీసుకోవడం అత్యంతరం లేదని అన్నారు

ప్రధాని పత్రికాగోష్ఠి

(1వ పేజీ తరువాయి)

అనియాశు సంబంధించిన మరో విషయంలో కాని సమితి లేనందు ఏమీలేదని అమె అన్నారు కాశ్మీర్‌లో ఇక సమితిపరిశీలకులు ఉండడం ఉండకపోవడం అవసరమే లేదని అమె అన్నారు

చర్చలలో అబద్ధాలు స్థానంకల్పించేది లేదు

కాశ్మీర్ సమస్యపై భారత పాకిస్తాన్‌ల మధ్య జరిగే చర్చలలో పేకే అబద్ధాలకు స్థానం కల్పించేదీ లేదని ప్రధాని అన్నారు

ప్రస్తుత కాశ్మీర్ ప్రభుత్వం కాశ్మీర్ ప్రజలకు పాలనధ్యం వహించగలదనీ పాకిస్తాన్‌లో జరిగే చర్చలలో తాను పేకే పాలిస్తానే గాని అబద్ధాలు పలికేదిగా కాదనీ పేకే అబద్ధాలు ఇటీవల తన లేఖలో పేర్కొనిన విషయాన్ని ఒక ఎలేరిగా ప్రస్తావించారు

దానిపై నిజంగా తన బాధ్యత అవసరమనుకోవడం లేదని, మనది ప్రజాస్వామిక వ్యవస్థ కాబట్టి కొన్ని అంశాలను పార్లమెంట్‌లో తీసుకోవలసి ఉంటుందని, జాతీయ రేఖను దృష్టిలో పెట్టుకొని అన్ని విషయాలపై నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుందని అమె చెప్పారు

కుసలేతో చర్చలు

నిన్నటి పత్రికాగోష్ఠి ఉపన్యాసంలో బదిలీల జరిపిన చర్చల గురించి ప్రస్తావించగా మాస్కో, పెకింగ్ కుదిరాగ చర్చలవంటి ముఖ్యమైన అంతర్జాతీయ సమస్యలే ప్రసావనకు వచ్చాయనీ, అమెరికా అర్థనహాయం పునరుద్ధరణ విషయం తాను ప్రస్తావించలేదని ప్రధాని చెప్పారు

అమెరికా బహిష్కరణలనే అర్థిక సహాయం పునరుద్ధరించవచ్చు మానవతకు మనిషి మాత్రం సహాయం కోరేదిలేదని అమె అన్నారు

దేశ అర్థికాభివృద్ధికి ఎవరు సహాయం చేసినా స్వీకరిస్తామనీ అయితే పరస్పర రాజకీయ ప్రభావంపడే సందర్భాలు ఉండరాదని అమె అన్నారు

మన ఆర్థిక వ్యవస్థబాగా పుంజుకుంటున్నదని భారత సహాయక సంస్థ సమావేశంలోనూ అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నివేదికలూ పేర్కొనినందున మనఆర్థిక పరిస్థితి గణనీయంగా మెరుగుపడినదనే మాట సరి కాదనే అమె అన్నారు

ఆశించిన స్థాయిలో పారిశ్రామికోత్పత్తి పెరగనిమాట వాస్తవమేనని అయితేదరల పెరుగుదల ఆందోళనకరమైన రీతిలో లేదనీ అమె అన్నారు. వస్తువుల పడడం ఆలస్యం కావడంవల్ల అటువంటి ధరలు పెరిగాయనీ. ఇప్పుడు వాళ్ళి తగ్గడం పొరంభమైనదనీ అమె చెప్పారు.

గరీబీ హటావో కార్యక్రమాన్ని తీవ్రపరచాలనే అంశంకూడా అమె చెప్పారు

బాగ్‌మతీ నదికి వరదలు

పాట్నా జూలై 12 (పి టి ఐ)

ముజఫర్‌పూర్ జిల్లాలోని దర్భంగా వద్ద బాగ్‌మతి నది వరదమట్టం ప్రమాద సూచిని దాటినట్ల వరద హెచ్చరిక కేంద్రం తెలియ జేసింది. ప్రమాద సూచికంటె 12 సెంటిమీటర్ల పైనీరు ప్రవహిస్తున్నది

పశ్చిమలో సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ కేంద్రం సమ్మతి

హైదరాబాద్ జూలై 12 (యు ఎన్ ఐ)

విశాఖపట్నంలో వంద కిలోవాట్ పీడ యమవేవ్ ట్రాన్స్‌మిటర్‌ను ఏర్పాటు చేయడానికి భారత ప్రభుత్వం అంగీకరించినదని ముఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు నేడు విధానసభలో వెల్లడి చేశారు

వి. శ్రీనివాస్ పరోలు ఉధరు కమ్యూనిస్టు సభ్యులు వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ రజియవాడ హైదరాబాదు కడపలోని రేడియో కేంద్రాల ప్రసార శక్తిని పెంచే ప్రతిపాదనలు ప్రస్తుతానికి లేవని కేంద్ర ప్రభుత్వం తెలియజేసినదని అన్నారు.

రాష్ట్రంలోని అన్ని రేడియో కేంద్రాల ట్రాన్స్‌మీటరు స్వంత భవనాలలోనే ఉన్నాయని హైదరాబాద్ విజయవాడ రేడియో కేంద్రాల అపీసులు నూడియోలు స్వంత భవనాలలో ఉన్నాయనీ విశాఖపట్నం కడపలోని రేడియో కేంద్రాల అపీసులు అద్దె భవనాలలో ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు

కడప కేంద్రంనుండి వగటిపూట కార్యక్రమాలను ప్రసారంచేసే విషయం కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని ఆయన అన్నారు.

పూరీ జగన్నాథుని రథోత్సవం

పూరీ జూలై 12 (యు ఎన్ ఐ)

పూరీలో నేడు జగన్నాథుని రథోత్సవాన్ని లక్షలాది జనం సందర్శించారు. జగన్నాథుడు, ఆయన సోదరుడు బలభద్రుడు, సోదరి సుభద్రలను ఊరి పే 'పహాండి' ఉత్సవం మధ్యాహ్నం ఒంటిగంట వరకు పూర్తి అయినది దేశపు అన్ని ప్రాంతాలనుండి వచ్చిన యాత్రికులు. విదేశీయులు ఈ ఉత్సవాన్ని తిలకించారు ఒరిస్సా రాష్ట్రానికి గవర్నర్ జి కె మిశ్రా, ముఖ్యమంత్రి నందినీ శతపథి ఒరిస్సా పథాన న్యాయమూర్తి మొదలగు ప్రముఖులు ఈ ఉత్సవానికి హాజరయిన వారిలో ఉన్నారు అతగురు సభ్యులు ఇసాన్ ఖాదీకాసింగ్ బృందంకూడా ఈ ఉత్సవానికి హాజరయినది

నగరంలో రథోత్సవం

నిజామాబాద్‌లోని జనంలో బజారులో గల జగన్నాథాలయం నుండి నేడు రథం ఊరేగింపు జరిగింది. వేలాది మంది ఈ రథోత్సవంలో పాల్గొన్నారు.

పనికిరాని ఆహార పదార్థాలు అమ్మే కంట్రాక్టర్లపై చర్య

వైద్య సిబ్బంది అధికారుల వివరణ

(ఆంధ్రభూమి వార్తావిధి)

హైదరాబాద్, జూలై 12 (పి టి ఐ)

సామూహిక భోజనశాలలో ఆహార పదార్థాలు తినలేక పిల్లలు కడుపునొప్పితో బాధపడి ఆసుపత్రి పాలైన కాంట్రాక్టరు తీసుకు పోవడానికి అనుమతినివ్వడం మరి వారిని పనికి యోగానికి ఉపయోగించరాదని కూడా పాత పరిపాటిని తాయిసేన అధికారులు నేడు ఒక ప్రకటనలో స్పష్టపరచారు

ఇటీవలి పాఠశాలలో పైకూరగాయ దళసాలలోని పనికిరాని ఆహార పదార్థాలు తినడం వల్ల పిల్లలకు విరేచనాలు మొదలవడంతో వారిని ఆసుపత్రిలో చేర్చవలసి వచ్చినదని వార్తలు వెలువడినవి

ఇలాగే పాఠశాలలో పైకూరగాయ దళసాలలోని పనికిరాని ఆహార పదార్థాలు తినడం వల్ల పిల్లలకు విరేచనాలు మొదలవడంతో వారిని ఆసుపత్రిలో చేర్చవలసి వచ్చినదని ఈ వార్తలు వెలువడినవి

కాంట్రాక్టరు తమ లోపాలను నుండి తప్పుకొంటున్న పనికిరాని పదార్థాలను సరఫరా చేయడం ఉపయోగించినట్లయితే చూడడం ఇవి సాధ్యమైన పని అని అనలేమని ప్రభుత్వం ఈ విషయంలో పత్రికా విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ అమె చెప్పారు

ఈ కేసులో గర్భిణి పాపితి పిల్ల ఇద్దరు పిల్లలు మరణించడం ఇక్కడ ప్రతికూల

ఇంకా విమోచన బలాల అధీనంలోనే క్వాంగ్‌త్రి

ఉన్నట్టు ధ్రువీకరణ

హెల్సాంగ్ జూలై 12 (ఎ ఎస్ పి)

క్వాంగ్‌త్రి తిరిగి స్వాధీనం ఇవ్వడానికి విమోచనబలాల ఆక్రమణలోనే ఉన్నదని అమెరికన్ అధికారి లెఫ్టినెంట్ గిస్టోల్ నిన్న ఇక్కడ తెలుపవలసారు

బాంబులు వేసినా దెబ్బతినని బంకరను నిర్మించుకుని దాంట్లో విమోచన బలాలు ఉంటున్నాయని ఆయన చెప్పారు

దక్షిణవియత్నామ్ ప్రభుత్వ 90వ పార్లాటూన్ దళాయకుడుగా నూ. గుర్తు కారి బ్యూద నలహాదారుగానూ ఆయన ఐదురోజులపాటు క్వాంగ్‌త్రిలో ఉండి వచ్చారు.

తాను బయలుదేరేటప్పటికి సైగాన్ ప్రభుత్వ సైనికులు కూడా క్వాంగ్‌త్రిలో ఉన్నారని ఆయన చెప్పారు అయితే ఎంతమంది ఉన్నదీ ఆయన చెప్పలేదు

పదిహేనేళ్ల సర్వీసు ఉన్నా ఉద్యోగాలు ఖాయం చేయని స్థితి

నాల్గవ తరగతి సిబ్బంది పట ప్రభుత్వ వైఖరిపై ఓదయ్య విమర్శ

నిజామాబాద్ జూలై 12

నిజామాబాద్ జిల్లా తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల సర్వీసుల నమోదు ఈ నెల 7వ తేదీన ఎన్. జి. ఓస్ హోమ్‌లో శ్రీ బి సాంబయ్య (జిలాసంఘ ప్రెసిడెంట్) అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో శ్రీ బి ఓదయ్య (కేంద్ర సంఘ ప్రెసిడెంట్ మాట్లాడుతూ నాలవ తరగతి ఉద్యోగులకోర్కెల వివరయములో గత 15 సంవత్సరముల నుండి ప్రభుత్వానికి ఎన్ని విజ్ఞప్తులు చేసినా వాటిని పరిష్కరించటం లేదని వీరికి కొందరు ఉద్యోగుల సర్వీసు 15 సంవత్సరాలు వాటినా వేటి వరకు పర్మనెంటు చేయలేదని అన్నారు విద్యుచ్ఛక్తి కార్యాలయములో నాల్గవ తరగతి ఉద్యోగులను రిటెచ్ మెంటు చేసున్నందుకు ఆయన ప్రభుత్వాన్ని విమర్శించారు

కొడకండ బాక్ తెలంగాణానాల్గవతరగతి ఉద్యోగుల సంఘసభ్య సమావేశం ఈ నెల 8న జిల్లావరకు స్కూల్స్‌లో శ్రీ బి ఓదయ్య అధ్యక్షతన జరిగినది ఈ సమావేశంలో స్థానికశాసనసభ సభ్యుడు శ్రీ కె తుడుమూదన్‌రెడ్డికి సన్మానము చేసినారు

శ్రీ కనకయ్య ఆర్యా (బిడి టీ) శ్రీ ఎ. రామానుజాచార్య (టీచర్) యూనియన్ ప్రెసిడెంటు కొడగండ్ల శ్రీ పి వీరస్వామి (జిలాసంఘ ప్రెసిడెంటు) ఈసమావేశంలో వక్తలుగా పాల్గొనారు శ్రీ కె పి ది సన్మానపత్రం చదివారు శ్రీ ఎస్. వెంకటయ్య ప్రధాన కార్యదర్శి) వందన సమర్పణ చేశారు.

ఢిల్లీలో అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన

హైదరాబాద్, జూలై 12

ఢిల్లీలో ఈ సంవత్సరం జరిగే తృతీయ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనలో మన రాష్ట్రం కూడా పాల్గొంటుంది. ఇందులో ప్రదర్శనలను నిర్మించడానికి ప్రభుత్వం 8 లక్షల రూపాయలు మంజూరిచేసింది ఈ అంతర్జాతీయ ప్రదర్శనలో దాదాపు అన్ని రాష్ట్రప్రభుత్వాలు పాల్గొంటాయి వాణిజ్య పరిశ్రమలు. ఎగుమతి ప్రోత్సాహం. గనులు భూగర్భ శాఖలు ఇందులో పాల్గొంటాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ వర్తకవేదిక క్రింద రాష్ట్ర ప్రభుత్వ ప్రదర్శనశాల నిర్మించబడుతుంది.

ఈ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనములో తమ ఉత్పత్తి వస్తువులను ఆకర్షణీయమైన పద్ధతులలో ప్రదర్శించవలసిందని రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య సంస్థ ఆంధ్రప్రదేశ్ గనులు సంస్థ. అల్విన్ మెటల్‌వర్క్స్ ఇండస్ట్రియల్ సెక్షన్ పరింగ్ లిమిటెడ్ అనంతపూర్ మిల్లులు. హైదరాబాదు కెమికల్స్ వర్కర్లు లిమిటెడ్ నిజాం షుగర్స్ ఫ్యాక్టరీ. లిమిటెడ్ పోర్టు కంపెనీలను కోరింది.

కేంద్రమంత్రిత్వ విదేశీవాణిజ్య శాఖ అఫీషియా దూర్ ప్రాచ్యదేశాలకు సంబంధించిన ఐక్యరాజ్యసమితి ఆర్థిక సంఘం సహకారంతో ఈ సంవత్సరం నవంబర్ 6నుండి 20 వరకు అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నది ఇది భారత స్వాతంత్ర్య రజతోత్సవాలకు అనుబంధ కార్యక్రమంగా పరిగణించబడుతుంది

ఈ ప్రదర్శనంలో సుమారు 50 దేశాలు పాల్గొంటాయని అంచనా వేయబడుతున్నది.

తుంబా రాకెట్ కేంద్రానికి విక్రమ్ సారాభాయి పేరు

న్యూఢిల్లీ, జూలై 12

భారతీయ రోదసీ కార్యక్రమానికి డాక్టర్ విక్రమ్ సారాభాయిచేసిన ప్రతిభావంతమైన సేవలకు గుర్తుగా తుంబాలోని రోదసికి సంబంధించిన వివిధ కార్యక్రమాలకు ఒకే కార్యక్రమంగా పరిగణించి ఈ కేంద్రాన్ని విక్రమ్ సారాభాయ్ రోదసి కేంద్రంగా పిలవాలనినిన్న ఇక్కడ మొదటిసారిగా సమావేశమైన రోదసి సంఘం నిశ్చయించింది. రోదసి శాస్త్ర కేంద్రం డైరెక్టరు, రోదసి సంఘం సభ్యులు అయిన డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం ఈ కేంద్రానికి డైరెక్టరుగా ఉంటారు.

న్యూఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ చేతివస్తువుల విక్రయశాల

హైదరాబాద్ జూలై 12

రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన హస్తకళావస్తువులను విక్రయశాలలను అన్నింటినీ న్యూఢిల్లీలో ఇర్విన్‌రోడ్డులోని స్థలంలో శాశ్వతమైన భవనాలలో ఏర్పాటుచేయడానికి కేంద్ర ప్రభుత్వం తలపెట్టిన సమితి పథకంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంకూడా చేరింది

ఈ నూతన విక్రయశాలకు వచ్చే ఆగస్టు 15వతేదీన శంకుస్థాపన జరుగుతుంది భవన నిర్మాణం ఖర్చు 4 లక్షల 70వేలు వుంటుంది భవనంలోపల అలంకరణలకు ఏర్పరచవలసినదిగాను 4లక్షల 50 వేల ఖర్చుపెట్టడం జరుగుతుంది

హస్తకళావస్తువులను అభివృద్ధి పరచడానికి రాష్ట్ర ప్రభుత్వం 1967 ఆగస్టులో ఢిల్లీలో ఒక విక్రయశాలను ఏర్పాటుచేసిన విషయం అందరికి తెలిసినదే.

లేపాక్షి హస్తకళావస్తు విక్రయశాల అనిపేరుతోవున్న ఈ విక్రయశాలకు మేడా అభివృద్ధి చెందుతూ వస్తున్నది దేశ రాజధాని నగరంలో వెలసిన ఇటి విక్రయశాలలో మనరాష్ట్ర విక్రయశాల ద్వితీయ స్థానం ఆక్రమిస్తున్నది

ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి అయ్యే హస్తకళావస్తువులు ఈ విక్రయశాల స్టాకుచేసి విక్రయిస్తుంది బిద్రీవస్తువులు నిర్మల్ వస్తువులు. వరంగల్లు, ఏలూరు రత్నాలంకరణకు అలంకారి వస్తువులు కొండపల్లి బొమ్మలు తిరుపతి తుడనగిరి చీరాల కొయ్య బొమ్మలు ఎడకొప్పాక లక్కబొమ్మలు ప్రసిద్ధిచెందిన హస్తకళావస్తువులకు ఢిల్లీలో మంచి గిరాకి వుంది పోచంపల్లి, గద్వాల, వెంకటగిరి, గుంటూరు ధర్మవరం చీరలు అక్కడ బాగా అమ్ముడు పోతున్నాయి. ఈ విక్రయశాలలో రెడీమేడ్ దుస్తులకు కూడా మంచి గిరాకీవుంది విదేశీ యాత్రికులకూడా నీటిని విరివిగా కొంటున్నారు.

విక్రయ వివరాలు ఇవి:

1967-68లో 1,68లక్షలు, 1968-69లో 3 56 లక్షలు. 1969-70లో 7.20 లక్షలు 1970-71లో 7 26 లక్షలు. 1971-72లో 11 17లక్షలు

ఇక్కడ విక్రయమయ్యే వస్తువులలో చాలవరకు ఎగుమతి అయ్యే వస్తువులు ఈ విక్రయశాల 1968-69లో నేరుగానే విదేశాలకు కొన్నివస్తువులను ఎగుమతిచేసింది. ఇది విక్రయించే వస్తువులలో 5 శాతం ఎగుమతి అవుతున్నాయి

అమెరికా, బ్రిటన్ దేశాలు మన హస్తకళావస్తువులను దిగుమతి చేసుకుంటున్నారు వెదితో చేసిన పున్ని కంబళి, చేనేత అర్థకం నిల్కీ చీరెలు. దుస్తులు. కొండపల్లి బొమ్మలు, కలంకారీ వస్తువులు. లక్కవస్తువులు అమెరికాకు ఎగుమతి అవుతున్నాయి బ్రిటన్‌కు హిమ్మూవస్తువులు ఎగుమతి అవుతున్నాయి

కేరళలో ప్రయివేట్ కాలేజీలు తెరవడానికి షరతులు

కొట్టాయం జూలై 12 (యు ఎన్. ఐ)

కేరళలో ప్రయివేట్ కాలేజీలను తెరవడానికి యజమానులు కొన్ని షరతులు విధించారు

ఉపాధ్యాయులకు సంబంధించినవారి బాధ్యతలను ప్రభుత్వం స్వీకరించినట్లయితే తమ కళాశాలలను 'గుర్తింపు పొందిన కళాశాలలు'గా నడుపుకుంటామని కేరళ ప్రయివేట్ కళాశాలల యజమానుల సంఘం ప్రకటించినది.

విన్న ఇక్కడ ఏర్పాటయిన సంఘం తాలూకు విద్యా వ్యవహారాల హక్కుల సంరక్షక మండలి ఈ విషయంలో ఒక తీర్మానం ఆమోదించినది

కళాశాల అధ్యాపకుల బాధ్యతను ప్రభుత్వం స్వీకరించినట్లయితే తాము ఎటి గ్రాంటును కోరకుండా గుర్తింపు పొందిన కళాశాలలుగా తమ కాలేజీలను నడుపుకుంటామని మండలి విడుదలచేసిన ఒక ప్రకటనలో తెలిపారు

తమ కళాశాలలను గుర్తింపు పొందిన కాలేజీలుగా నడుపుకోవాలంటూ కేరళ విశ్వవిద్యాలయం పిస్-బాచ్లర్ చేసిన నూతన పైవివరాన్ని గురించినట్లయితే 'జాతి వ్యతిరుద్ధమైన' నూతన కార్యగలదని మండలి అభిప్రాయపడినది. ఎస్ బాచ్లర్ చేసిన నూతన సమస్యను మరింత జటిలంగా తయారుచేయడానికి ఉద్దేశించినదే కాకుండా యాజమాన్యంపై అధికత సంపాదించడానికి ఉద్దేశించినదని ప్రకటనలో విమర్శించారు

కళాశాలలన్నింటిలోనూ ఒకే రీతిగా ఫీజు ఉండే విధంగా చర్యలు గైకొంటూ అనీతికి విరోధానికి కృషి చేసున్నట్టు ప్రభుత్వం చెబుతున్నది అయితే గుర్తింపు పొందిన కళాశాలలలో మాత్రం అవినీతికి అస్కారం ఉండదన్న సమ్మతమేదని మండలి ప్రశ్నించినది.

జంటనగరాలలో వీధివక్క చెట్లునాటే కార్యక్రమానికి దూరుషపాలో కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి. ఎన్. శాస్త్రి ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం.

పెకింగ్‌కు త్వరలో జపాన్ గుర్తింపు

టోక్యో, జూలై 12 (యు ఎన్. ఐ)

మొత్తం చైనా ప్రజల ప్రతినిధిగా పెకింగ్ ప్రభుత్వాన్ని త్వరలోనే జపాన్ గుర్తించగలదని భావిస్తున్నారు.

ఉభయదేశాలమధ్య సంబంధాల మెరుగుదల యత్నాలలో భాగంగా నిన్నటినుండి ఎదురుచూస్తున్న చర్చలు ప్రారంభిస్తదానికి ఒక అధికార ప్రతినిధిని పెకింగ్ పంపే విషయాన్ని కూడా అక్కడి అధికారులు జపాన్ ప్రభుత్వం తెలపగలదని కూడా భావిస్తున్నారు.

విదేశాంగ మంత్రి మసాయోషి చిరానా జాతీ పార్టీ పోర్టుఫోలియోలేనిమంత్రి టాకియోమిని జాతీ పెకింగ్ పంపవచ్చని టోక్యోలోని అభిజ్ఞవర్గాలవారు తెలిపారు అధికార పక్షానికి చెందిన వారిలో ఇంతకీ చౌఎన్‌లైతో సంభాషణలు జరిపినది మిత ఒక్కరే తొలి ఘట్టం చర్చలలోనే వైఫల్యమైన తప్పక ఇండగలదని భావిస్తున్నారు

చేనేత సమ్మేళనం ఏర్పాటుపట్ల కార్యకర్తల హర్షం

వరంగల్ జూలై 12

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను గురించి చర్చించుటకు ప్రభుత్వం అధ్వర్యమున రాష్ట్రములోని రెండు ఎపెక్స్ కేంద్ర సహకార సంఘాల సహకారంతో ఆంధ్రప్రదేశ్ చేనేత సమ్మేళనాన్ని ఏర్పాటు చేయడం హర్షించవదగు విషయమని వరంగల్ జిలా చేనేతకాంగ్రెస్ అధ్యక్షులు తెలంగాణ ప్రాంతీయ చేనేత కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ కూచన రాజేశ్వరరావు ఒక ప్రకటనలో అన్నారు

రాష్ట్రంలోని అన్ని చేనేత పారిశ్రామిక సహకార సంఘాలు మాస్టర్‌వీవర్స్ సంఘాలు ఇటీవల నూతనంగా నెలకొల్పబడిన మరమగ్గాల సహకార సంఘాలు జిలా చేనేత కాంగ్రెస్ ప్రతినిధుల సంయుక్త సమావేశాన్ని ప్రభుత్వ ఆధ్వర్యమున ఏర్పాటు చేయడం ఇదే ప్రథమం ఇలాంటి సమావేశాలు రాష్ట్రంలోను జిలాలలోను కూడ అప్పుడప్పుడు ఏర్పాటు చేయడంవల్ల సహకార సంఘాల సమస్యలను గురించి చర్చించడం సాధ్యమవుతుంది

జూలై 30 మ. శేదీన జరిగే ఈ సమ్మేళనంలో చేనేత సహకార సంఘాల ప్రతినిధులు మరమగ్గాల సహకార సంఘాల జిలా చేనేత సహకార సంఘాల ప్రతినిధులు అధ్యక్షులలో పాల్గొనవలెనని శ్రీ రాజేశ్వర విజ్ఞప్తి చేసారు.

అహ్మద్‌నగర్ పౌరునివద్దనుండి చోరీసొమ్ము స్వాధీనం

హైదరాబాద్ జూలై 12

నగరవిలాసి సయ్యద్‌అలీ వ్యక్తిని పోలీసులు అరెస్టు చేశారు అతనివద్దనూ 8వేలవిలువగలచీరెలు,బంగారునగలు గడియారాలు ట్రాన్సిస్టరు వగైరాలు స్వాధీనపరచుకున్నారు. ఇటీవల సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కృష్ణమూర్తి వర్కుచేసిన జిలో నగరం ప్రాంతాలు పలు దొంగతనాలు సయ్యద్‌అహ్మద్‌ను పట్టుకున్నారు వివిధ పోలీసుస్టేషన్లలో ఇతనిపై కొన్ని కేసులు ఇందులోకాలాలు బద్దలుకొట్టి దొంగతనాలు చేశాడని తెలిసినది దర్యాప్తుసాగుతున్నది.

'రాష్ట్రంలో మత్స్య పరిశ్రమ తీరుతెన్నులు' గ్రంథం ఆవిష్కరణ

హైదరాబాద్, జూలై 12

నగర గంగపుత్రసంఘం తుమ్మలబస్తీ (ఖైరతాబాద్) గంగపుత్రసంఘం కార్యాలయంలో ఈ నెల 10న ఏర్పాటుచేసిన సభలో రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సమాఖ్య అధ్యక్షుడు శ్రీ మలాడిస్వామి రచించిన "రాష్ట్రంలో మత్స్యపరిశ్రమతీరుతెన్నులు" అను పుస్తకాన్ని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీ అనగాని భగవంతరావు ఆవిష్కరించారు యీ సభకు రాష్ట్ర మత్స్యశాఖమంత్రులు శ్రీ మండలి వెంకటకృష్ణారావు అధ్యక్షత వహించారు. సదస్యులకు నగర గంగపుత్రసంఘం అధ్యక్షుడు శ్రీ కె లక్ష్మణరావు స్వాగతం పలికారు. స్వానుభవంతో అనేక విషయాలను పొందువరచి. పుస్తకరూపంలో తీసుకొని వచ్చి ఆవిష్కరించజేసినందుకు రచయిత శ్రీ మల్లాడి స్వామిని మంత్రులు గౌరవ్ అవార్డుతో రజిస్కారం శ్రీ జి దండదశరథ్. శాసనసభ్యులు శ్రీ పి సత్యనారాయణ అభినందించారు

రాష్ట్రంలో మత్స్య పారిశ్రామికుల దుస్థితి గురించి వీరి అభివృద్ధికి తగు పథకముల ఏర్పాటు గావించుటకు పెడుచున్నందులకు రాష్ట్ర ముఖ్యమంత్రి మత్స్యశాఖ మంత్రి ఆర్థిక శాఖమంత్రి జాలరివారు తమ కృతజ్ఞతలు తెల్పారు

నగర గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ కె. లక్ష్మణ్‌రావు, ప్రధాన కార్యదర్శి శ్రీ గుంటి సత్యనారాయణ. ఉపాధ్యక్షుడు శ్రీ జి కుమారస్వామి. ప్రధాన పోషకుడు శ్రీ పందిరి పోచయ్య. శ్రీ యమ్ సత్యనారాయణ రాష్ట్ర మత్స్యపారిశ్రామికుల ప్రధానకార్యదర్శి శ్రీ గురంసత్యనారాయణ నాగార్జునసాగర్ గంగపుత్ర సంఘం అధ్యక్షుడు శ్రీ యమ్ ప్రేమ్‌కుమార్, శ్రీ కె సత్యనారాణ పటాన్‌చెరు గంగపుత్ర సంఘం కార్యదర్శి శ్రీ టి యాదగిరి నల్గొండజిలా గంగపుత్ర సంఘం అధ్యక్షులు శ్రీ ఎ యల్. మల్లయ్య శ్రీ జి గంగారాం ప్రభృతులు పుస్తక రచయిత శ్రీ మల్లాడి స్వామిని అభినందించారు.

ఆదిలాబాద్‌లో వనమహోత్సవం

ఆదిలాబాద్ జూలై 12

ఆదిలాబాద్‌లో 23వ వనమహోత్సవం ఈనెల 16న జిలా పరిషత్ కార్యాలయంలో జరిగింది ఉత్సవాన్ని జిలా కలెక్టర్ శ్రీ మహమ్మద్ ఎయూబ్‌ఖాన్ ప్రారంభించారు మానవ జీవితంలో మొక్కల ప్రాముఖ్యతను ఆయన వివరిస్తూ పంచాయతీలు తోటల పెంపకాన్ని పెద్దఎత్తున చేపట్టాలని ఆయన సూచించారు

మొక్కల సంరక్షణ అవశ్యకతగురించి వివరించారు. జిలా పరిషత్ కార్యదర్శి శ్రీ డి. సర్వేశ్వరరావు వందనసమర్పణ చేశారు.

ఆదాయంపన్ను ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ

హైదరాబాద్ జూలై 12

ఆదాయపన్ను ఉద్యోగి అప్పారావు పన్నులు చెల్లించేటట్లు ప్రజలలో కల్పించవలసిన ఇన్‌కంటాక్స్ శాఖ అధికారులకు పన్నులు చెల్లించే విధి సమర్థవంతంగా నిర్వహించవలసిన ఇన్‌కంటాక్స్ కమిషనర్ శ్రీ ఎమ్ డి పద్మ వాణిజ్య పరిశ్రమల సమాఖ్య సమావేశంలో ప్రసంగించారు ఉద్దేశించారు.

పన్నుల వసూళ్ళ చెల్లింపులలో అడిషనల్ కమిషనర్ ఇన్‌కంటాక్స్ శాఖవారు ఒక నెల రోజులపాటు ప్రచారం చేశారు ప్రస్తుతం ఈ కార్యక్రమం ముగిసింది

1971-72 లో ఇన్‌కంటాక్స్ శాఖ 1 16, 187 కేసులు విచారణ పూర్తి చేసిందని శ్రీ పద్మ ఈ సమావేశంలో చెప్పారు

ఈ బాలోత్సవాలకు పన్నులు వసూలు చేసేవారి చెల్లింపుదారులకు అవి విలువైనవి నమూనాలుగా ఉంటాయని శ్రీ పద్మ అన్నారు అంతకుముందు సమావేశ అధ్యక్షుడు శ్రీ ఎమ్ కృష్ణచంద్రరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎం జి లక్ష్మీనరసు వందనసమర్పణ చేశారు

పాలెంలో 14న భూ సంస్కరణల మహాసభ

హైదరాబాద్ జూలై 12

నాగర్‌కర్నూల్ తాలూకా పాలెంలో ఈనెల 14వ తేదీన భూసంస్కరణలమహాసభకు మఖ్యమంత్రి శ్రీ పి వి నరసింహారావు పారంభోత్సవం చేస్తారు ఎక్సైజు మంత్రి శ్రీ మహేందర్‌నాథ్ అధ్యక్షత వహిస్తారు మహబూబ్‌నగర్‌లో జూలై 28వ జరిగే మహాసభకు ముఖ్యమంత్రి పారంభోత్సవం చేస్తారు ఎక్సైజ్‌మంత్రి శ్రీ మహేందర్‌నాథ్ అధ్యక్షత వహిస్తారు మంత్రులు శ్రీ జి హయగ్రీవాచారి శ్రీ పి నర్సారెడ్డి, శ్రీ జె వెంకటరావు శ్రీ ఎం పి కృష్ణారావు. శ్రీ ఎ మదన్ మోహన్ ఈ సభలో పాల్గొంటారు

మహబూబ్‌నగర్ జిలా భూసంస్కరణల సభ ఆహ్వాన సంఘం ఈ 2 సభలలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసింది.

నాగర్‌కర్నూల్ సమాచార కేంద్రంలో బి.డి.వో నివాసం

సమితి అధ్యక్షుడు బి. జంగిరెడ్డి విమర్శ

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూల్, జూలై 12

నాగర్‌కర్నూల్ సమితి సమాచార కేంద్రాన్ని బిడివో తన నివాసం కోసం ఏ నెలల నుండి ఉపయోగించుకుంటున్నప్పటికీ ఆ భవనాన్ని ఖాళీచేయవలసిందిగా అధికారులు అతని కోరకపోవడం పట్ల నాగర్‌కర్నూల్ సమితి అధ్యక్షుడు శ్రీ బి. జంగిరెడ్డి విస్మయం వ్యక్తంచేశారు ఇది బాలా విచారకర విషయమని ఆయన అన్నారు

పౌరశక్తులు, ప్రజాప్రతినిధులు బిడి. వోకు ఈ విషయంలో విజ్ఞప్తులు చేసినప్పటికీ ఆయన వాటిని లక్ష్యపెట్టడం లేదని శ్రీ జంగిరెడ్డి చెప్పారు. ఇలాటివ్యక్తి సమితి అభివృద్ధి కార్యక్రమాలకు ఎలా కృషి చేసారో తనకు అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

బిడివో సమాచార కేంద్రాన్ని వెంటనే ఖాళీచేసేందుకు చర్యలు గైకొనాలని శ్రీ జంగిరెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు

రసాయనిక ఆయుధాల నిషేధం ఇప్పటికో సాధ్యం కాకపోవచ్చు

సమితి కార్యదర్శి బాజ్‌లేమ్ అభిప్రాయం

జెనీవా జూలై 12 (యు.ఎన్ ఐ)

రసాయనిక ఆయుధాల నిషేధంపై సమితి జనరల్ అసెంబ్లీ సమావేశాలలోగా వివరంగా ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్టు కాను భావించడంలేదని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి బాజ్‌లేమ్ చెప్పారు

జనరల్ అసెంబ్లీ సమావేశాలు నవంబరులో జరగనున్నాయి

ఆస్ట్రేలియా నుండి బయలుదేరి మందు నిన్న ఇక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఆయన పై విధంగా చెప్పారు

రసాయనిక ఆయుధాల ఉత్పత్తిని పూర్తిగా నిషేధించాలని పోలియల్ ప్రతినిధివర్గ నాయకుడు ఆస్ట్రేలియా విజ్ఞప్తి చెప్పారు

యు.పి.లో భూముల అన్యాక్రాంత నిషేధం

లక్నో, జూలై 12 (ఏటిఎ)

పట్టణ ఆస్తులను, వ్యవసాయ భూములను అన్యాక్రాంతం చేయరాదని నిషేధిస్తూ ఉత్తర ప్రదేశ్ గవర్నర్ నిన్న ఆర్డినెన్స్ జారీచేశారు

ఆ నిషేధం మూడునెలలవరకు అమలులో ఉంటుంది.

సిమెంట్ ఫ్యాక్టరీల కార్మికుల జీతాల సవరణకు ద్విపక్ష సంఘం

న్యూఢిల్లీ జూలై 12 (యు ఎన్ ఐ)

సిమెంట్ పరిశ్రమ సిబ్బంది వేతనాల సమస్యను మిత్రత్రయం పరిశీలించి వేతన వర్గతని నిర్ణయించ నిమిత్తం కార్మికుల ప్రతినిధులు యాజమాన్య వర్గ ప్రతినిధులతో సంప్రదింపుల సమావేశాన్ని ఏర్పాటు చేసారు

సిమెంటు ఫ్యాక్టరీల కార్మికుల వేతనాల సవరణ సాధనకు నేలకొండి సమె ఆరవ దానికి వివిధ సంఘాలు నోటీసులు ఇచ్చిన దృష్ట్యా కేంద్ర మంత్రి ఖాదిలీల్కర్ నిన్న ఇక్కడ ఏర్పాటు చేసిన త్రైపాక్షిక సమావేశంలో పై నిర్ణయం గైకొన్నారు

కార్మిక కమిటీ సూచించే వేతనాల స్కేళ్ళు 1978 ఫిబ్రవరి 18 తేదీనుండి అమలులోకి వస్తాయి

ఈనెల ఒకటవ తేదీనుండి లేక ఉభయులు ఆమోదించే అంతకుముందు తేదీనుండి సిమెంటు ఫ్యాక్టరీల కార్మికులకు ఎంతమేర తాత్కాలిక సహాయం ఇవ్వాలనేది కూడా ఆ కమిటీ నిర్ణయిస్తుంది

ఆ ద్విపక్ష సంఘంలో కార్మిక ప్రతినిధులు ఎంతమందిఉండేది. సిమెంటు ఉత్పత్తిదారుల సంఘ ప్రతినిధులు కూడా అంతమందే ఉంటారు

ద్విపక్ష సంఘం సూచించే తాత్కాలిక సహాయాన్ని ఫ్యాక్టరీలు తమ వసూళ్ల వనరులనుండే చెల్లించాలితప్ప టారిఫ్‌కమిషన్ సిఫారుసులపై ఏవిధంగానూ ఆధారపడరాదని ఖాదిల్కర్ గట్టిగా చెప్పారు.

ప్రస్తుతం మొదటి రంగంలో 42 సిమెంట్ ఫ్యాక్టరీలు ప్రభుత్వ రంగాలలో ఎనిమిది సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్నాయి వాటిలో సుమారు 75 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు

నాగర్‌కర్నూల్ సివిల్ ఆస్పత్రిలో లేడీ డాక్టర్ నియామకానికి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూల్ జూలై 12

ఎక్సైజుశాఖామంత్రి శ్రీ పి నరేంద్రనాథ్ ఈ నెల 9న ఇక్కడి అతిథి గృహంలో స్థానిక అధికారులను కలసుకుని కరువుసీమలోని ప్రజల అవసరాలను పర్యవేక్షించారు.

నాగర్‌కర్నూల్ సివిల్ ఆస్పత్రిలో లేడీ డాక్టరును నియమించవలసిందిగా కోరుతూ ఇక్కడి ప్రజలు మంత్రికి వినతిపత్రం సమర్పించారు.

మంత్రిని కలుసుకున్న అధికారులలో నాగర్‌కర్నూలు బిడివో శ్రీ మురళీధర్ తహసీల్దారు శ్రీ సుబ్బారావు జిలాపరిషత్ అసిస్టెంటు ఇంజనీరు శ్రీ వెంకటేశ్వరు, వైద్య అధికారి శ్రీ రామచంద్రయ్య ఉన్నారు

సోషలిస్ట్ ఫోరమ్ భావి కార్యక్రమ రచనకు సంఘం

న్యూఢిల్లీ జూలై 12 (యు ఎన్. ఐ)

ప్రస్తుత దేశ రాజకీయ, ఆర్థిక పరిస్థితిలో నిర్వహించవలసినపాత్రను గూర్చి ఒక డాక్యుమెంటు తయారుచేయడానికి కాంగ్రెస్ సోషలిస్టు ఫోరమ్ కేంద్రసారధ్య సంఘం విన్న ఏడుగురు సభ్యులతో ఒక కమిటిని ఏర్పాటు చేసినది

ఆ డాక్యుమెంటు పాతపద్ధతిగా వచ్చే నెల ఇక్కడి జరిగే ఫోరమ్ జాతీయ సదస్సులో చర్చలుజరుగుతాయి అనదస్సును ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభిస్తారు.

రేపటినుండి భైన్సాలో సామూహిక కుటుంబ నియంత్రణ శిబిరం

ఆదిలాబాద్, జూలై 12

ఆదిలాబాద్ జిలాలోని భైన్సాలో ఈ నెల 14 నుండి మూడు వారాలపాటు సామూహిక ట్యూబెక్టమీ వాసెక్టమీ శిబిరం నిర్వహిస్తారు. రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సహకారంతో ఈశిబిరాన్ని ఏర్పాటు చేసున్నట్టు జిల్లా పౌరసంబంధాల అధికారి తెలిపారు

జూనియర్ కాలేజీల నుండి హైస్కూళ్లను విడగొట్టాలని విజ్ఞప్తి

హైదరాబాద్, జూలై 12 (ఎ ఎన్ ఎస్)

జూనియర్ కాలేజీలనుండి సెకండరీ తరగతులను తొలగించి వేరొకచోటనిర్వహించాలని జూనియర్ కాలేజీల ప్రిన్సిపాల్స్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు

ఇంటర్మీడియట్ తరగతులు, హైస్కూలు తరగతులు ఒకేచోట ఉన్నందువల్ల ఇంటర్మీడియట్ సాయిలో విద్యాబోధన విషయంలో తగు శ్రద్ధ చూపలేకపోతున్నామని జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్స్ సమావేశంలో పాల్గొన్నవారు వివరించారు.

హైదరాబాద్ జిలా విద్యాశాఖాధికారి శ్రీ సోమసుందరం ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసారు

బిజినేపల్లి సమితి అధ్యక్షుని విదేశపర్యటన సందర్భంగా వీడ్కోలు సభ

(ఆంధ్రభూమి విలేకరి)

నాగర్‌కర్నూలు, జూలై 12

అంతర్జాతీయ యువజన బృందాలవర్యక్రమ కార్యక్రమం క్రింద అమెరికా సందర్శనకు వెళుతున్న బిజినేపల్లి సమితి అధ్యక్షుడు శ్రీ జి సుధాకరరెడ్డికి వీడ్కోలు చెప్పేందుకు ఇటీవల సమితి ఆవరణలో ఒక సభ జరిగింది

శ్రీ సుధాకరరెడ్డి వర్యటన విజయవంతంకావాలని సమితి ఉపాధ్యక్షుడు శ్రీ సుదర్శన్ బిడివో శ్రీ హేమచంద్రరావు శ్రీ చంద్రమోహన్ పలువురు కళాకారులు తెలిపారు.

టోక్యో సాంస్కృతిక ఉత్సవానికి ఫిల్ము శాఖ డాక్యుమెంటరీ

న్యూఢిల్లీ, జూలై 12

ఈ సంవత్సరం సెప్టెంబరు 25 వ తేదీ నుండి 28 వ తేదీ వరకు టోక్యోలో జరుగనున్న 19 వ అంతర్జాతీయ సాంస్కృతిక చలన చిత్రోత్సవాలలో ప్రదర్శించే నిమిత్తం ఎస్. ఇడ్ ఈజ్ అను అనే డాక్యుమెంటరీ చలన చిత్రం పంపాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది వివిధ దేశాల మధ్య సహృద్భావం, సామరస్యం పెంపొందించ చేయడానికి ఈ ఉత్సవం ఉద్దేశించ బడింది. అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలకు పంపుతున్న ఈ చలన చిత్రాన్ని ఫిల్ము శాఖ నిర్మించింది

బలం ఆరోగ్యం పొందండి

అధునిక శాస్త్రీయ విద్యుత్పరికరముల సహాయముతో ఉచిత చికిత్స చేయబడును వచ్చాతిగాంచిన గుప్త రోగముల స్పెషలిస్టు డా॥ రాజా బలహీనతకు శక్తిహీనతకు శాస్త్రీయమైన చికిత్స చేయుదురు పెండముందు లేక తరువాత ఒకసారి సంప్రదించండి.

ముఖ్యమైన వ్యాధి నివారణ చేయుటకు 12 గంటల వ్యవధి అవసరము. వేళలు ఉద

ప్రకటన II

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

గిరిజన సంక్షేమ శాఖ

భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లు 1971-73

ఈ దిగువ తెల్పిన భారత ప్రభుత్వ స్కాలర్‌షిప్‌లకు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన గిరిజనులను పోస్ట్ మెట్రిక్ కోర్సులను ఇండియాలో ఎక్కడనైనా అభ్యసిస్తున్న షెడ్యూల్ జాతులు, విముక్త జాతులు, సంచార జాతులు మరియు స్థిరనివాసము లేని జాతుల విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. విముక్త జాతులు, సంచార జాతులు, మరియు స్థిరనివాసము లేని జాతుల విద్యార్థుల కలిత కుటుంబాల గ్రాడ్జుయేషన్ వెలుపలి ఆదాయం రు 600/- లకు మించినచో అర్హులు గారు. నిర్లక్ష్యంచబడిన అంటే తేదీలోగా చేరని దరఖాస్తులు పరిశీలించబడవు దరఖాస్తును జాగ్రత్తగా చదివి పొరపాట్లు లేకుండా పూరి చేయవలెను సక్రమముగా పూరి చేయని దరఖాస్తులు పరిశీలించబడవు

2. ఈ స్కాలర్‌షిప్‌లు 1971-72 సంవత్సరములో లేని విద్యార్థులు మరియు ఈ సంవత్సరం కూడా కొత్తవి కాదువుట పొందుపరిచిన విద్యార్థులు, విద్యయించబడిన కొత్త దరఖాస్తులను తమ విద్యా సంస్థల అధికారుల ద్వారా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరు ఆంధ్రప్రదేశ్, మాసాబ్ ట్యాంక్, హైదరాబాదు-28 వారికి 31-8-1972 తేదీలోగా చేరునట్లు పంపవలెను

3. ఈ స్కాలర్‌షిప్‌లు 1971-72 సంవత్సరములో పొందియున్న విద్యార్థులు మరియు ప్రస్తుత సంవత్సరంలో అదే కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థులు తమ దరఖాస్తులను తమ విద్యాసంస్థల అధికారుల ద్వారా నిర్లక్ష్యంచబడిన కొన్నూవల్ దరఖాస్తును గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరుకు, 15-8-1972 తేదీలోగా చేరునట్లు పంపవలెను. 1972, ఆగస్టు 31వ తేదీ తరువాత విద్యార్థులు అలస్యంగా ప్రారంభించబడినట్లయితే దరఖాస్తులు ప్రారంభించబడిన తేదీనుండి 15 రోజులోగా విద్యాసంస్థల అధికారుల సంతకముతో నున్న కోర్సు ప్రారంభించబడిన తేదీ సరిపోలేటుతో పాటు పంపవలెను ఏంటు చేయబడిన దరఖాస్తులు విద్యాసంస్థల అధికారుల కోరిక పై అయా జిల్లాల ప్రాంతిక సంక్షేమ అధికారులనుండి ఉచితంగా సరఫరా చేయబడితాయి 20 పైసల పోస్టుతో ఒక రిక్వెస్టింగ్ పంపుకొన్న విద్యార్థులు గిరిజన సంక్షేమ శాఖనుండి కూడా దరఖాస్తులు పొందవచ్చును.

(సం) పి. కమలామనోహర్‌రావు

గిరిజన సంక్షేమ శాఖాధికారి

(D.I.P.R. 468)

అదనంగా ఉద్యోగాల సృష్టి సాధ్యంకాదన్న ముఖ్యమంత్రి ప్రకటన

కోర్టు ఉత్తర్వులవల నష్టపడినవారికోసం ప్రత్యేక పథకం రూపొందిస్తున్నట్టు వెల్లడి

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్, జూలై 12

హైకోర్టు ఉత్తర్వులవల నష్టపడిన జూనియర్ అదనపు ఉద్యోగాలు సృష్టించడం సాధ్యంకాదని ముఖ్యమంత్రి పి. వి. నరసింహారావు నేడు రాష్ట్ర విధాన సభలో ప్రకటించారు.

శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ సి. వి. కె. రావు ఈ విషయంపై వివరించిన పొరపాటు తీర్మానానికి సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై విధంగా ప్రకటించారు.

అదనపు పదవులు సృష్టించడం బాలారిష్టాలతో కూడుకున్న వ్యవహారమనీ, పైగా దీనివల పెక్కుమంది సీనియర్ ఉద్యోగులు దెబ్బతింటారని కోర్టు సెలవిచ్చిందనీ తొలగించి జేయడానికి ప్రయత్నించడం మొక్కబే నరయైన పద్ధతికాదని ముఖ్యమంత్రి అన్నారు ఈ సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వము త్వరలో ఒక పథకాన్ని రూపొందించనున్నదని ఆయన చెప్పారు

శ్రీ ఎ. శ్రీరాములు, శ్రీ సి. వి. కె. రావు అంతకుముందు ప్రసంగిస్తూ, ఈ విషయంలో ప్రభుత్వం ఇటీవల జారీచేసిన ఉత్తర్వుల్ల ఉద్యోగులలో ఒక 'వర్గానికి నష్టం కలుగుతుందని వాదించారు.

అసెంబ్లీలో సిగరెట్ ప్రస్తావన

(15 పేజీ తరువాయి)

శ్రీ సత్యనారాయణ, వాళ్ళకు సమాధానంగా చెప్పారు.

మంత్రులుకాక పూర్వం బీడీలు తాగుతూ ఉండే మంత్రి పదవులు లభించిన విస్తరి బీడీలు మానేసి ఖరీదైన సిగరెట్లు తాగడం ప్రారంభించిన మంత్రులు ఎందరున్నారో తాను తెలుసుకోగోరుతున్నానని శ్రీ సి. వి. కె. రావు ప్రశ్నించారు.

"బీడీలు తక్కువ ప్రమాదకరమైనవి" అని మంత్రి శ్రీ అన్వారి వెంటనే సమాధానమిచ్చారు

అయితే శ్రీ సి. వి. కె. రావు తొలుత కూడా "మంత్రులు బీడీలు మానేశారు" అని ఆశ్చర్యపడ్డారు.

బీడీలు, చుట్టలు తాగడంవల్ల సంభవించే ప్రమాదాలను గురించిన హెచ్చరికల లేబుళ్ళను ఉత్పత్తిదారులు తాము పాకెట్లపై అంటించేలా చూడాలని కేంద్రాన్ని అభ్యర్థించాలన్న సూచనను కూడా ఆరోగ్య మంత్రి అంగీకరించారు

ఈ సంభాషణలను వింటున్న శ్రీమతి ఈశ్వరీబాయి, "పొగ తాగడం అలవాటు లేని భారత స్త్రీలకు కూడా మరి క్యాన్సరు ఎందుకు సోకుతున్నదో" అని ఆశ్చర్యం ప్రకటించారు

"గౌరవ సభ్యురాలు పొగ త్రాగి చూడాలని నేను భావిస్తున్నాను" అని ఆరోగ్య మంత్రి భక్తి వినిపించారు

పొగతాగడం క్యాన్సరు వ్యాధికి గల కారణాలలో ఒకటని అయిన అతడువాత చెప్పారు.

కాపీ, ఒకరకమైన కిరణ పానీయం వల్ల కూడా క్యాన్సరు వ్యాధి సోకుతుందని డాక్టర్లు ప్రకటించారని ఒక కాంగ్రెస్ సభ్యుడు అనగా" అన్నింటినీ నిషేధిస్తే ఇక మనం బతికే దెలాగుంది?" అని ఆరోగ్యమంత్రి అన్నారు.

సిరియా ప్రధాని భారత ఉపవిదేశాంగ మంత్రి చర్చలు

దమాస్కస్, జూలై 12 (రాయిటర్)

భారత ఉప విదేశాంగ మంత్రి శ్రీ సర్దార్ దిలాల్‌సింగ్ నిన్న సిరియా ప్రధాని అబ్దుల్ రహమాన్ ఖేదాతో చర్చలు జరుపుతున్నారు

ఉభయ దేశాల మధ్య సంబంధాలను మెరుగుపరచే విషయం గురించి, అరబ్ ప్రజల న్యాయసమ్మతమైన పోరాటం పట్ల భారతదేశ అనుగామాన గురించి వీరు చర్చించినట్లు తెలిసింది.

ఉగాండాలో భారతీయులకు భారత దేశం పాకిస్తాన్ జారీచేసిన కలలాగ నమూనా పాస్‌పోర్టు ఖేదాకు వివరించినట్లు అధికారవర్గాలవారు చెప్పారు.

10వ తరగతి పరీక్ష తప్పిన విద్యార్థి ఆత్మహత్య

(ఆంధ్రభూమి వార్తలు)

కర్నూలు, జూలై 12

10వ తరగతి పబ్లిక్ పరీక్షలో ఫేలయిన 16 సంవత్సరాల బాలుడు నిన్న విషం సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు

ప్రాథమిక విద్య అభివృద్ధికి కృషి: ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రభూమి వార్తలు)

హైదరాబాద్, జూలై 12

